గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్.రవికుమార్

సివిల్ మిస్ లేనియస్ అప్పీలు నెంబరు.67/2015

తీర్పు:

ప్రతివాది నెంబరు.2 ద్వారా, జారీ చేయబడిన తేది.13-03-2014 నోటీసు ప్రకారం, చెల్లింవలేనని కోరబడిన సొమ్ము సుమారుగా రూ.1,57,000/-లో 20% డిపాజిట్టు చేయవలెనని, ఎస్.ఆర్.నెం. 2/2015లోని ఐ .ఏ.నెం.1/2015లో హైదరాబాద్, ఎంప్లాయిస్ఇన్సూరెన్స్ కోర్టు మరియు ఛైర్మన్, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్-1 యొక్క తేది.02-01-2015 ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

ఈ ఆదేశము వలన బాధితుడై,ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం,1948 (క్లుప్తంగా 'చట్టం') సెక్షన్ 82 క్రింద అధికారములనుకోరుచూ పిటిషనరు, ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

2. కేసును పునర్విచారించుటకు, కార్పొరేషన్ సలహాపై, పిటిషనరు ఇంతకు ముందు 50% డిపాజిట్టు చేసినట్లు అప్పీలుదారుడు- పిటిషనరు యొక్క న్యాయవాది పేర్కొనెను. ప్రధాన కార్యాలయము నుండి అమలులో ఉన్న అటువంటి సూచనలుపై అటువంటి డిపాజిట్టు మీదట కూడా, కేసు పునర్విచారించబడలేదు మరియు, ఆ కారణముపై, హైదరాబాద్ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కు పిటిషనరు వెళ్లేను, కానీ పిటిషనరు ఇంతకు పూర్వమే 50% డిపాజిట్టు చేసిన వాస్తవమును గుర్తించకుండా, పిటిషనర్ను ఇంకనూ 20% డిపాజిట్టు చేయవలెనని, మరలా ఆదేశించెను, అందువలన, హైదరాబాద్,ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్, ఛైర్మన్ యొక్క ఉత్తర్వు సరియైనది కాదు, మరియు అది గణనీయమైన చట్టపరమైన ప్రశ్నను కల్గియుండును.

3.నేను, సెక్షన్ 75(2-బి) మరియు సెక్షన్ 82, చట్టము క్రింది నిబంధనలను పరిశీలించి దావాను సవాలు చేయబడిన తేది.02-01-2015 ఉత్తర్వును కూడా పరిశీలించినాను.

గౌరవనీయ,ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఛైర్మన్, కోరబడిన సొమ్ములో, 20% డిపాజిట్టు చేయవలెనని పిటిషనర్ను ఆదేశించుచూ, కార్పొరేషన్ కోరినట్లుగా పిటిషనరు ఇంతకు పూర్వమే 50% డిపాజిట్టు చేసినట్లుగా కూడా పరిగణించెను.అందువలన, తేది.13-12-2010 ఉత్తర్వు ప్రకారం, 50% సొమ్ము ఇంతకు పూర్వమే డిపాజిట్టు చేసిన దానిని ఛైర్మన్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ పరిగణించలేదను, అప్పీలుదారుడు- పిటిషనరు యొక్క వాదన ఎంత మాత్రము సరికాదు. చట్టంలోని సెక్షన్ 75 (2-బి) నిబంధన ప్రకారం, డిపాజిట్టు చేయవల్సిన సొమ్మును రద్దు చేయుట లేక తగ్గించుటకు, కోర్టు అధికారం కల్గియున్నది. మరియు ఛైర్మన్,ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ తన వివేచన ప్రకారము మరియు, తాను ఇంతకు పూర్వము డిపాజిట్టు చేసియున్న 50% తోపాటుగా 20% డిపాజిట్టు చేయవలెనని పిటిషనర్ను ఆదేశించెను. అందువలన, అధికార పరిధిని ఎట్టి పొరపాటుగా వినియోగించుట నాకు కనుపించుటలేదు, ఈ కోర్టు యొక్క నిర్ణయమునకు ఇందులో ఎటువంటి గణనీయమైన చట్టపరమైన ప్రశ్న లేదు.ఈ కారణములపై, ఈ అప్పీలు నిర్వహింపబడ జాలదు, అందు వలన, కొట్టివేయబడుటకు అర్హమైనది.

4. ఆ ప్రకారంగా/ సివిల్ మిస్లేనియస్ పిటిషన్, స్వీకరణ దశలో కొట్టివేయబడినది. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

5. ఇతర పిటిషన్లు ఏవైనా ఉన్నట్లైతే అవి కొట్టివేయబడినవి.

ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

తేదీ.10-02-2015